RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 459 శనివారం 07 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## గోదావరి జలాలతో మూసీని నింపుతాం

**పేదలకోసం రూ. 1000 కోట్లయినా ఖర్చు చేస్తాం**

**ప్రజలను తప్పదోవ పట్టిస్తున్న బీఆర్ఎస్**

**మీది దెయ్యాల రాజ్య సమితి (డీఆర్ఎస్)**

**కొరివి దెయ్యాలను తరిమికడదాం**

**యాదాద్రి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో**

**సీఎం రేవంత్ రెడ్డి పర్యటన**

**రూ.1500 కోట్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



యాద్రాద్రి జూన్ 6

గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతామని, మూసీ ఒడ్డున పేదలకు రూ.1000 కోట్లయినా ఖర్చు చేద్దామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే ఈ మూసీ నది ప్రక్షాళనను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని సీఎం ధ్వజమెత్తారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన సీఎం, ఆ తర్వాత నిర్వహించిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు .తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో యాదగిరిగుట్టను యాదాద్రిగా పేరు మార్చారని ఎన్నికలలో మళ్లీ తమ ప్రభుత్వం వస్తే తిరిగి యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మార్చుతామన్నారు. భక్తుల కోరికలు తీర్చుకునే విధంగా మళ్లీ మారుస్తామని,

మిగతా 2లో

## రాజాసింగ్ దారెటు



తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతున్న నేత

రాష్ట్ర నాయకత్వ నిర్ణయాలకు వ్యతిరేకం

కవిత ఆరోపణలను సమర్థించిన రాజాసింగ్

లైన్ దాటుతున్నారంటూ బీజేపీ సోషల్ మీడియాలో పోస్టులు

చర్యలకు సిద్ధమవుతున్న జాతీయ నాయకత్వం

> హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక విషయంలోనూ, ఎంపీ అభ్యర్థిగా మాధవీలత సెలక్షన్, గోల్కొండ జిల్లా అధ్యక్ష పోస్ట్ విషయంలో..ఇలా అడపా దడపా రాష్ట్ర నాయకులపై రాజాసింగ్ తన గళం వినిపిస్తూ వస్తున్నారు. కానీ ఎమ్మెల్సీ కవిత కామెంట్స్ కరెక్టే అన్నట్లుగా..రాజాసింగ్ స్పందించిన తీరే పెద్ద చర్చకు దారితీసిందిబీజేపీలో విలీనం చేసేందుకు బీఆర్ఎస్ సిద్ధమైందని కామెంట్స్ చేసి ఎమ్మెల్యే కవిత కారు పార్టీలో కలకలం సృష్టించారు. తమ పార్టీ నేతలు మంచి ప్యాకేజీ ఇస్తే దేనికైనా సిద్ధపడుతారంటూ రాజాసింగ్ బీజేపీలో రచ్చకు తెరలేపారు.

**హైదరాబాద్, జూన్ 6,**

రాజాసింగ్. కట్టర్ హిందూ. 2018లో తెలంగాణలో బీజేపీ గెలిచిన ఒకే ఒక్క సీటు ఆయనదే. తెలంగాణలోనే కాదు..నార్త్ స్టేట్స్‌లో రాజాసింగ్‌కు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. అలాంటి రాజాసింగ్ ఇప్పుడు తెలంగాణ బీజేపీలో కాక రేపుతున్నారు. ధిక్కార స్వరం వినిపిస్తూ..ఏకంగా స్టేట్ లీడర్లను టార్గెట్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు తన అసంతృప్తిని తెలియజేస్తూ..రాష్ట్ర నాయకత్వం నిర్ణయాలను వ్యతిరేకిస్తూ వస్తున్నారు. పాత సామాన్లను బయటకు పంపితే పార్టీ బాగుపడుతుందని డా.లక్ష్మణ్, కిషన్‌రెడ్డి లాంటి నాయకులపై ఇన్‌డైరెక్ట్ కామెంట్స్ చేసి చర్చకు దారి తీశారు రాజాసింగ్. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక విషయంలోనూ, ఎంపీ అభ్యర్థిగా మాధవీలత సెలక్షన్, గోల్కొండ జిల్లా అధ్యక్ష పోస్ట్ విషయంలో..ఇలా అడపా దడపా రాష్ట్ర నాయకులపై రాజాసింగ్ తన గళం వినిపిస్తూ వస్తున్నారు. కానీ ఎమ్మెల్సీ

మిగతా 2లో




## కాళేశ్వరం ఖర్చులు నాకు తెల్వదు

**ఆర్థికశాఖ జోక్యం ఉండదు**

**కేబినెట్ నిర్ణయాల మేరకే నిర్మాణాలు**

**ఎంపీ ఈటల రాజేందర్**

2



## బీహార్‌ను నేర రాజధానిగా మార్చారు

**ట్రంప్‌నకు మోదీ సరెండర్ అయ్యారు**

**అధికారంలోకొస్తే 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తాం**

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**

2

## ఎమ్మెల్యేల పనితీరు బాగోలేదు

**ఇలాగైతే మళ్లీ అధికారంలోకి రావడం కష్టం**

**కమీషన్ల కోసం పనిచేస్తున్నారంటూ ఫిర్యాదులు**

**ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్**



2

## కేంద్రం పూర్తిస్థాయిలో తెలంగాణకు ఎరువులను సరఫరా చేయడం లేదు

**వేల కోట్లు నష్టం వస్తున్నా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం**

**9న కేంద్ర మంత్రిని కలుస్తాం మంత్రి తుమ్మల**

**సాగులో విప్లవాత్మక మార్పు కోసమే కిసాన్ మేళా: మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**



మూడు నెలలుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఎరువులను పూర్తి స్థాయిలో అందించడం లేదని, ఈ విషయంపై 9న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలుస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. అయినా రాష్ట్రంలో ఎరువులు, విత్తనాలకు కొరత లేకుండా ముందే బఫర్ స్టాక్ పెట్టుకున్నామని చెప్పారు.

2

## బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

**నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం**

**అప్పుడు సంతకాలు చేసి...ఇప్పుడు నాటకాలాడుతున్న బీఆర్ఎస్**

**నిబంధనలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం**

**కేంద్రమంత్రులకు లేఖలు రాశాం**

**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,**



2



**రద్దీగా రేషన్ షాపులు**

**ఒకేసారి మూడు నెలల రేషన్ ఉచితంగా సన్నబియ్యం పంపిణీ...**

**మొగ్గు చూపుతున్న పేదలు**

**నిరంతరంగా గోదాం నుంచి రేషన్ షాపులకు సరఫరా**

## రేషన్‌కు పరుగులు

**మహబూబ్ నగర్, జూన్ 6,** సన్న బియ్యం కోసం రేషన్ షాపుల వద్ద పేద ప్రజలు బారులు తీరారు. ఈసారి కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకు సరిపడా బియ్యాన్ని ఒకేసారి విడుదల చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగ్గట్టుగా సన్నబియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేసింది. కేంద్ర ప్రభుత్వం ఒక్కో యూనిట్ కు ఐదు కిలోల చొప్పున, మూడు నెలలకు 15 కిలోలు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా నెలకు ఒక్కో



యూనిట్ కు ఒక కిలో చొప్పున కలిపి ఈనెల ఒకటి నుండి లబ్ధిదారులకు పంపిణీ చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సన్న బియ్యం ఇస్తుండడంతో మూడు నెలల రేషన్ కోటా బియ్యం కోసం మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రేషన్ షాపుల వద్ద పేదలు బారులు తీరుతున్నారు. దొడ్డు బియ్యానికి బదులు ఏప్రిల్ నెల నుంచి రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం ఇస్తుండడంతో రేషన్ కార్డు దారుల్లో 90 శాతానికి

మిగతా 2లో

## గ్రూప్-3 అప్డేట్

హైదరాబాద్:గ్రూప్–3 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) షెడ్యూల్‌ను ప్రకటించింది. జూన్ 18 నుంచి జులై 8 వరకు సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టనున్నట్లు వెల్లడించింది. ఉదయం 10.30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకుబీ అలాగే మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో సురవరం ప్రతాప్ రెడ్డి యూనివర్సిటీ (గతంలో శ్రీ పొట్టి శ్రీరాములు వర్సిటీ)లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరగనుంది. అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఏయే ధ్రువపత్రాలు తీసుకొని వెళ్లాలో జాబితాను విడుదల చేసింది. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన గ్రూప్ –3 అభ్యర్థుల జాబితాను https://www.tgpsc.gov.inలో అందుబాటులో ఉంచినట్టు టీజీపీఎస్సీ తెలిపింది. సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ స్వయంగా సంతకం చేసిన(సెల్ఫ్ అటెస్టెడ్) ఫొటో కాపీలు తీసుకురావాలని సూచించింది.

## ఎమ్మెల్యేల పనితీరు బాగోలేదు

హైదరాబాద్, జూన్ 6 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పై సొంత పార్టీ కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారని, పార్టీ అధికారంలోకి వచ్చినా కార్యకర్తలు నిరాశగా ఉన్నారని మెజార్టీ ఎమ్మెల్యేల పనితీరు ఏమా త్రం బాగోలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన ఎమ్మెల్యేల తీరుపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాగైతే కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం కష్టమేనన్న భావనను వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ప్రజలు సంతృప్తికరంగాలేరని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజలంతా ఆగ్రహంగా ఉన్నారని మీడియాలో కథనాలు వస్తుండటం, ఎమ్మెల్యేలు, మంత్రు లు కమీషన్ల కోసమే పనిచేస్తున్నారని సొంతపార్టీ నేతల నుంచే ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో మహేశ్‌గౌడ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినప్పటికీ ఉత్సాహపూరిత వాతావరణం కనిపించడంలేదని తెలిపారు. మంత్రులు, ఎ మ్మెల్యేలు తమ పనితీరు మార్చుకోవాల్సిన అవసరం ఉన్నదని హితవు పలికారు. పనితీరును పునఃసమీక్షించుకోవాలని, ఏం చేస్తున్నామన్నది బేరీజు వేసుకోవాలని సూచించారు. జూన్ చివరి నాటికి టీపీసీసీ కార్యవర్గ నియామకం, మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశమున్నదని మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు.

## మస్క్ స్టార్ లింక్‌కు గ్రీన్‌సిగ్నల్

న్యూఢిల్లీ, జూన్ 6: దేశంలో శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలు అందించడానికి ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్ లింక్‌కు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ సేవలు ప్రారంభించేందుకు అవసరమైన లైసెన్స్‌ను టెలికాం విభాగం శుక్రవారం జారీ చేసింది. దీంతో ఈ లైసెన్స్ పొందిన మూడో కంపెనీగా స్టార్ లింక్ నిలిచింది. యూటెల్సాట్ వన్‌వెబ్, రిలయన్స్ జియో శాటిలైట్ కమ్యూనికేషన్స్‌లు ఇప్పటికే లైసెన్స్ పొందాయి. నాలుగో సంస్థ అమెజాన్ క్యూపిర్ అనుమతి కోసం వేచి చూస్తున్నది. స్టార్ లింక్‌నకు లైసెన్స్ మంజూరైందని, ఆ సంస్థ దరఖాస్తు చేసుకున్న 15–20 రోజుల్లోనే ట్రయల్ స్పెక్ట్రమ్ మంజూరు చేస్తామని డాట్ వర్గాలు వెల్లడించాయి. ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ అనుబంధ సంస్థ అయిన స్టార్‌లింక్ వివిధ దేశాల్లో ఇంటర్నెట్ సర్వీసులను 2002లోనే ప్రారంభించింది. శాటిలైట్ టెక్నాలజీతో అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు, బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించడానికి సిద్ధమైంది. సుదూర భూస్థిర ఉపగ్రహాలపై ఆధారపడే సంప్రదాయ ఉపగ్రహ సేవల మాదిరిగా కాకుండా లియో ఉపగ్రహాల ద్వారా స్టార్‌లింక్ ఈ సేవలను అందించనున్నది. భూమికి 550 కిలోమీటర్ల ఎత్తులో ఉండే కక్ష్యలో స్టార్‌లింక్‌నకు చెందిన 6వేల ఉపగ్రహాలు పరిభ్రమిస్తుంటాయి.

## కాళేశ్వరం ఖర్చులు నాకు తెల్వదు

హైదరాబాద్ : కాళేశ్వరం కమిషన్ విచారణలో భాగంగా శు కవారం జస్టిస్ పిసి ఘోష్ ముందు మాజీ ఆర్థిక మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ ఘోష్ అడిగిన ప్రశ్నలకు ఈటల రాజేందర్ సమాధానాలు ఇచ్చారు. దాదాపు ఇరవై నిమిషాల పాటు జరిగిన విచారణలో కమిషన్ అడిగిన పలు అంశాలకు సమాధానాలు చెప్పారు. మీరు ఆర్థిక మంత్రిగా ఏకాలంలో పనిచేశారు అన్న జస్టిస్ ఘోష్ తొలి ప్రశ్నకు ఈటల సమాధానమిస్తూ 2014 జూన్ రెండో తేదీ నుంచి 2018 డిసెంబర్ వరకు తాను ఆర్థికమంత్రిగా బాధ్యతలు నిర్వహించానని చె ప్పారు. ఎవరి నిర్ణయం మేరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కట్టారనే ప్రశ్నకు ఈటల సమాధానం ఇస్తూ రూ. 38వేలకోట్ల అంచనా వ్యయంతో తుమ్మిడిహట్టి వద్ద తలపెట్టగా, ముంపు ప్రాంతాలు ఎక్కువగా ఉంటాయని మహారాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసిందన్నారు. దాంతో 152 మీటర్ల నుంచి 148 మీటర్లకు కుదించారని, ప్రాజెక్టు నీటిని రూరల్ డ్రింకింగ్ వాటర్ కోసం 10 టిఎంసిలు, అర్బన్ డ్రింకింగ్ వాటర్ కోసం 30 టిఎంసిలు, ఇండస్ట్రియల్ వాటర్ యూజర్ కింద 15 టిఎంసిలు ఖారారు చేశారని, 16.5 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలని లక్షంగా పెట్టుకున్నట్లు ఈటల వివరించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలపై టెక్నికల్ కమిటీ నివేదిక ఇచ్చిందని, దానిపై నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ముగ్గురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటుచేసినట్లు చెప్పారు. నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు అధ్యక్షతన ఆర్థిక మంత్రిగా తాను, తుమ్మల నాగేశ్వరరావు టెక్నికల్ కమిటీ ఇచ్చిన నివేదికను అధ్యయనం చేసి రూ. 63వేల కోట్ల అంచనా వ్యయంతో మూడు బ్యారేజీల నిర్మాణాలకు మంత్రి వర్గ ఉపసంఘం నివేదిక ఇచ్చిందని తెలిపారు. మంత్రి వర్గ ఉప సంఘం ఇచ్చిన నివేదికను రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుందని చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణ పనులు కొనసాగుతున్న క్రమంలో రైతుల నుంచి డిమాండ్స్ వచ్చాయని, దాంతో ప్రాజెక్టు వ్యయం రూ. 80 వేల నుంచి 85వేల కోట్లు పెరిగిందని, ఆతర్వాత ఏమేరకు ప్రాజెక్టు వ్యయం పెరిగిందో తనకు తెలియదని వివరించారు. కేబినెట్ సబ్ కమిటీ ఎవరి నిర్ణయం మేరకు 2016 మార్చి 15వ తేదీన మూడు బ్యారేజిల నిర్మాణాలపై రిపోర్టు ఇచ్చిందని జస్టిస్ ఘోష్ ప్రశ్నించగా, టెక్నికల్ రిపోర్టును ఆధారంగా చేసుకుని కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని, మంత్రివర్గం నిర్ణయం మేరకు నిర్మాణాలు జరిగాయని చెప్పారు.

## గోదావరి జలాలతో మూసీని నింపుతాం

భక్తులు నిద్రించే విధంగా యాదాద్రికి ఆటోలు వెళ్లేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 60 కిలోల బంగారంతో గోపురం నిర్మాణానికి నిర్ణయం తీసుకుని పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. టీటీడీ బోర్డు మాదిరిగా తెలంగాణలోనూ వైటీడీ ఏర్పాటు చేశామని హర్షం వ్యక్తం చేశారు. త్వరలో యాదగిరిగుట్ట ఆలయ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే స్థానిక విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తామని, మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. సబర్మతి, గంగా నదులు మాత్రం ప్రక్షాళన చేసుకోవచ్చన్నారు. మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయవద్దానని ప్రశ్నించారు. నల్గొండ రైతులకు మేలు కలిగేలా మూసీ ప్రక్షాళన చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. "పేదలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురద జల్లే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు . రూ. 20 లక్షల కోట్లు జేబుల్లో ఉంటే రూ. 2 వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు, యాదగిరిగుట్ట వద్ద జరిగిన అపచారానికి మూల్యం చెల్లించుకునాన్నరన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాడే, పాపాలు చేశారు కావునే మీ పరిస్థితి ఇలా మారిందన్నారు. మా పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే అన్నారు. అది బీఆర్ఎస్ కాదు, డీఆర్ఎస్ దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను పొలిమేర్లు దాటే వరకు తరిమికొట్టాలన్నారు.

రూ. 1500 కోట్ల పనులకు శంకుస్థాపన : ఆలేరు నియోజకవర్గంలో మొత్తం రూ. 1500 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ. 575 కోట్లతో గంధమల్ల జలాశయానికి(1.41 టీఎంసీలు) శంకుస్థాపన చేయగా, రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ. 183 కోట్లతో యాదగిరిగుట్టలో మెడికల్ కళాశాల, రూ. 22.75 కోట్లతో దాతర్‌పల్లిలో వేర్‌హౌస్‌కు, రూ. 13.50 కోట్లతో కొలనుపాక, కాల్వపల్లి హైలెవల్ వంతెనలకు శంకుస్థాపన చేశారు. అలాగే మోటకొండూరులో ఎంపీపీ, తహసీల్దార్, పీఎస్ భవన నిర్మాణానికి, ఎంఆర్ఆర్?, సీఆర్ఆర్ నిధులు కింద బీటీ రోడ్లు నిర్మాణానికి, రూ. 2.75 కోట్లతో ఆలేరు మార్కెట్ యార్డు గోదాం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

## బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

హైదరాబాద్: బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర జలవిధానాలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టు ఉందని ఆక్షేపించారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం తెలుపుతూ కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశామని చెప్పారు. ఈ నిర్మాణం గురించి ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని, వస్తే అన్ని నిబంధనలు పరిశీలిస్తామని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ చెప్పినట్లు చెప్పారు. తాము చట్ట ప్రకారమే ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చినట్లు ఉత్తమ్ వివరించారు. తాము రాసిన లేఖలో ఏపీ ఉల్లంఘనలను పూర్తిగా వివరించామన్నారు. చట్టవిరుద్ధంగా ఏపీకి కేంద్రం సహకరిస్తుందని అనుకోవట్లేదని, తెలంగాణకు అన్యాయం జరిగితే ఎంత వరకైనా పోరాడుతామని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని, వెనక్కి తగ్గేదేలేదన్నారు. అప్పుడు నేతలు నాటకాలు ఆడుతున్నారు : బనకచర్లకు అనుమతులు ఇవ్వకుండా కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్రాన్ని ఒప్పించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్? చేశారు. కృష్ణా బేసిన్ నుంచి తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే పదేళ్లు బీఆర్ఎస్ సహకరించిందని విమర్శించారు. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 724 టీఎంసీలు ఏపీకి వెళితే, బీఆర్ఎస్ హయాంలో 1,254 టీఎంసీలు తరలించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.

## బీహార్‌ను భారత్‌కునేర రాజధానిగా మార్చారు

బీహార్: ఎన్డీయే నేతృత్వంలోని నీతిశ్ ప్రభుత్వం బిహార్ రాష్ట్రాన్ని భారత్‌కు నేర రాజధాని మార్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు ప్రధాని నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పునరుద్ఘాటించారు. కాల్పుల విరమణకు ఒప్పుకోవాలని మోదీని తాను బలవంతం చేశానని ఇప్పటికే ట్రంప్ 11 సార్లు చెప్పారని తెలిపారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు మోదీ ఖండించకపోగా మౌనం వహిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని నలందాలో సంవిధాన్ సురక్ష సమ్మేళనంలో రాహుల్ ప్రసంగించారు. ఎస్సీ, ఎస్టీ,ఓబీసీలకు చెందిన అధికారులు ప్రశ్నావళిని తయారు చేయకుండా కేంద్రం సమర్థవంతంగా కులగణనను చేస్తుందా అనే అనుమానం వస్తోందన్నారు. ఒకప్పుడు శాంతి, న్యాయంకు మారుపేరుగా ఉండే బిహార్‌ను ఎన్డీయే తృత్వంలోని ప్రభుత్వం నేర రాజధానిగా మార్చేసిందని దుయ్యబట్టారు. 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తామన్న రాహుల్ గాంధీ దానిని బిహార్ నుంచే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

# కేంద్రం పూర్తిస్థాయిలో ఎరువులను సరఫరా చేయడం లేదు

**హుస్నాబాద్, జూన్ 6** మూడు నెలలుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఎరువులను పూర్తి స్థాయిలో అందించడం లేదని, ఈ విషయంపై 9న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలుస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. అయినా రాష్ట్రంలో ఎరువులు, విత్తనాలకు కొరత లేకుండా ముందే బఫర్ స్టాక్ పెట్టుకున్నామని చెప్పారు. ఈ వరినాట్లకు ముందే భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన రైతు మహోత్సవాన్ని (కిసాన్‌మేళా) ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంటల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వానికి యేటా రూ. వెయ్యి నుంచి రెండు వేల కోట్లు నష్టం వస్తున్నా రైతులను ఆదుకోవడానికి శాయశక్తులా కృషి చేస్తున్నామని చెప్పారు. రైతాంగాన్ని ప్రభుత్వం, ప్రతిపక్షాలు కన్నకొడుకుల్లా చూసుకోవాలని హితవు పలికారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చేందుకే కిసాన్ మేళా ఏర్పాటు చేశామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతాంగం సంతోషంగా ఉండాలనే ఏకైక లక్ష్యంతో పని చేస్తున్నారని తెలిపారు.

## రేషన్‌కు పరుగులు

పైగా తమకు కేటాయించిన బియ్యాన్ని తీసుకెళ్తున్నారు. ఫలితంగా రేషన్ షాపుల్లో రేషన్ బియ్యం స్టాక్ ఉండడం లేదు. పూర్తిగా ఉచితంగా అందులో సన్నబియ్యం ఇస్తుండడంతో పేదలంతా బియ్యం తీసుకెళ్లడానికి మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యానికి తోడు, కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకు సరిపడా బియ్యం ఇవ్వడానికి నిర్ణయించడంతో పేదలు రేషన్ బియ్యం షాపులకు పరుగులు పెడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా రేషన్ షాపుల ముందు లబ్ధిదారులు బియ్యం కోసం బారులు తీరుతున్నారు. మహబూబాబాద్ జిల్లాలో రేషన్ కార్డు దారులకు ఒకేసారి మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం పంపిణీకి అధికారులు చర్యలు చేపట్టారు. దీనితో జిల్లాలోని మహబూబాబాద్, కేసముద్రం, తొర్రూరు, గార్ల, మరిపెడ, కొత్తగూడా మండల స్థాయి బియ్యం స్టాక్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు నిరంతరాయంగా లారీలు, ట్రాక్టర్ల ద్వారా బియ్యం రవాణా చేస్తున్నారు. జిల్లాలో 2 లక్షల 43 వేలకు పైగా రేషన్ కార్డులు ఉండగా, ప్రతినెల 4,805 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ జరుగుతుండగా, ఈసారి జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి ఒకేసారి మూడు నెలల బియ్యం 14,415 మెట్రిక్ టన్నులు అవసరం కావడంతో, రైస్ మిల్లుల నుంచి సీఎంఆర్ కింద సేకరించి స్టేజ్ 1 గోదాము నుంచి స్టేజ్ 2 మండల స్థాయి స్టాక్ పాయింట్లకు పంపి అక్కడి నుంచి రేషన్ డీలర్లకు నేరుగా లారీల ద్వారా సరఫరా చేస్తున్నారు. కొద్దిసేపు కూడా గోదాం వద్ద బియ్యం లారీలను నిలపకుండా, ఇలా రాగానే అలా లారీలు, ట్రాక్టర్లలో దిగుమతి చేసి గ్రామాలకు తరలిస్తున్నారు. చేతగాక పోయినా తప్పకుండా బియ్యం కోసం నెల నెల రేషన్ షాపుకు పోవాల్సి వచ్చేది. రేవంత్ రెడ్డి సర్కారు వచ్చినంక సన్నబియ్యం ఇస్తుండడంతో వాటితోనే జీవనం గడుస్తోంది. ఇప్పుడు ప్రధానమంత్రి మోడీ మూడు నెలల బియ్యాన్ని ఒక్కసారే ఇవ్వడం, రేవంత్ రెడ్డి సారు ఆ బియ్యం పూర్తిగా సన్నవి ఇవ్వడం మాకు మంచి బువ్వ తినే అవకాశం దక్కింది. అట్లనే నెల నెల రేషన్ షాపుకు పోయే గోస తప్పించారు.

## రాజాసింగ్ దారెటు ?

కవిత కామెంట్స్ కరెక్టే అన్నట్లుగా..రాజాసింగ్ స్పందించిన తీరే పెద్ద చర్చకు దారితీసిందిబీజేపీలో విలీనం చేసేందుకు బీఆర్ఎస్ సిద్ధమైందని కామెంట్స్ చేసి ఎమ్మెల్యే కవిత కారు పార్టీలో కలకలం సృష్టించారు. తమ పార్టీ నేతలు మంచి ప్యాకేజీ ఇస్తే దేనికైనా సిద్ధపడుతారంటూ రాజాసింగ్ బీజేపీలో రచ్చకు తెరలేపారు. అయితే రాజాసింగ్ వ్యాఖ్యలపై కొందరు బీజేపీ కార్యకర్తలు మండిపడుతున్నారట. రాజాసింగ్ లైన్ దాటుతున్నారని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారట. రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ కూడా చేస్తున్నారట. ఈ వ్యవహారంపై ఆగ్రహంతో ఉన్న రాజాసింగ్..సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టిన క్యాడర్‌పై కాకుండా వారి వెనకున్న నాయకుల టార్గెట్‌గా అటాక్ షురూ చేశారట. ఈ విషయాలన్నీ నిశితంగా గమనిస్తున్న జాతీయ నాయకత్వం రాజాసింగ్‌కు నోటీసులు ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం. మూడు, నాలుగు సార్లు, గెలిచినంత మాత్రన వారు ఏది మాట్లాడినా సాగుతుందని అనుకోవద్దని అవసరం అనుకుంటే చర్యలకు సిద్ధం కావాల్సి ఉంటుందని..ఇటీవల జరిగిన వర్క్ షాప్‌లో బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్ హెచ్చరించారు. ఈ క్రమంలోనే రాజాసింగ్‌కు నోటీసులు ఇస్తారన్న దానిపై పార్టీ ఆఫీస్‌లో చర్చ జరుగుతుంది. నోటీసులు ఇస్తారన్న మ్యాటర్ లీక్ కావడంతో గోషామహల్ ఎమ్మెల్యే స్వరం పెంచారు. తనకు నోటీసులు ఇవ్వడం కాదు దమ్ముంటే సస్పెండ్ చేయాలని సవాల్ చేస్తున్నారు. తాను బయటికి వెళ్లే ముందు అందరి బండారాన్ని బయటపెడతానని హెచ్చరిస్తున్నారు. అయితే రాజాసింగ్ కామెంట్స్..అందుకు బీజేపీ నేతల నో రియాక్షన్ చూస్తుంటే.. అసలు ఏం జరుగుతుందో పార్టీ క్యాడర్, లీడర్లకు అర్థం కావడం లేదట. బీజేపీని రాజాసింగ్ టార్గెట్ చేస్తున్నారా? లేక రాజాసింగ్‌నే రాష్ట్ర పార్టీ నేతలు టార్గెట్ చేస్తున్నారా అనేది అర్థం కావడం లేదట. బండి సంజయ్‌తో పాటు పలువురు నేతలు తనతో బానే ఉంటూ..కిషన్‌రెడ్డితో కలిసి తనపై కుట్ర చేస్తున్నారని భావిస్తున్నారట రాజాసింగ్. అందుకే అందరినీ టార్గెట్ చేస్తూ..రాజాసింగ్ అటాకింగ్ స్టార్ట్ చేశారని అంటున్నారు. 2014లో పార్టీలో చేరినప్పటి నుంచి వేధింపులు భరిస్తున్నానని..అవసరమైతే రాజకీయాల నుంచి తప్పుకుని గోసేవ చేసుకుంటున్నానని చెప్తున్నారట రాజాసింగ్. తెలంగాణలో బీజేపీ ఎప్పుడో అధికారంలోకి రావాలని, కానీ రిటైరైన వ్యక్తులు పార్టీలో ఉంటే ఎప్పటికీ బీజేపీ అధికారంలోకి రాదంటున్నారాయన. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ సీఎంతో కొందరు బీజేపీ నేతలు రహస్యంగా భేటీ అవుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే 2023లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజాసింగ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. తర్వాత జాతీయ నాయకత్వం ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేసింది. ఇప్పుడు మరోసారి ఆయనపై చర్యలు తీసుకుంటారా అన్నది సస్పెన్స్‌గా మారింది. కమలం పార్టీకి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న రాజాసింగ్ వెనుక ఎవరున్నారనేది హాట్ టాపిక్‌గా అవుతోంది. రాష్ట్రానికి చెందిన కొందరు నేతల సపోర్ట్‌తోనే రాజాసింగ్ ధిక్కార స్వరం వినిపిస్తున్నారా? అన్నది చర్చనీయాంశంగా మారింది.

# ఆర్మీ డెంటల్ సైన్స్ ఆఫ్




మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్‌లోని ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో "ఉన్నత భారత్" కార్యక్రమం భాగంగా, ప్రభుత్వ పథకాలను సాంకేతికంగా మెరుగుపరిచే లక్ష్యంతో పౌరుల మౌఖిక ఆరోగ్య అవసరాలను తీర్చే ఉద్దేశంతో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా సి ఉమా గౌరీ ఆదేశాల మేరకు ఒక-రోజు ఓరల్ / డెంటల్ హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్కాజిగిరిలో డెంటల్ సర్జన్ డా. పి వినోద్ అధ్యక్షతన నిర్వహించగా, డా. మృణాళిని నేతృత్వంలో ఆర్మీ డెంటల్ కాలేజ్ వైద్య నిపుణులు మరియు ప్యారామెడికల్ బృందం కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపారు. ఈ శిబిరంలో మొత్తం 110 మంది రోగులు దంత / మౌఖిక ఆరోగ్య సేవలను పొందారు. మల్కాజ్గిరి డివిజన్ ఉపజిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. శోభా మరియు మల్కాజిగిరి పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు

# పోలీసుల విస్తృత తనిఖీలు



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం చట్ట వ్యతిరేక కార్యాకాలాపాల కట్టడి బక్రీద్ పర్వదినాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు బక్రీద్ పండుగ పర్వదినాలను కులమతాలకు అతితంగా సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలను జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మున్సిపల్, వెటర్నరీ, విధ్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని తెలిపారు. ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్థన కార్యక్రమాల సమయాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఇప్పటికే ప్రధాన కూడళ్ళలో పోలీస్ పికెట్లు, పోలీసుల పర్యవేక్షణ, నిఘా వ్యవస్థను అప్రమత్తం చేశామని, అదేవిధంగా మసీదు, దేవాలయం, చర్చిల వద్ద సీసీ కెమెరాలు పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో పశువులు అక్రమ రవాణా నివారించడానికి, చట్ట విరుద్ధ చర్యల కట్టడికి ప్రత్యేక చెక్ పోస్ట్ పాయింట్స్ లు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పాడి ఆవులను, లేగా దూడలను క్రయవిక్రయాలు జరపరాదని పేర్కొన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఎవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకోరావద్దని, చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు వుంటాయని అన్నారు. మత సామరస్యానికి భంగం కలిగించే దురుద్దేశంతో విచక్షణ మరచి జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలేవరూ నమ్మవద్దని అన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, తదితర సామజిక మాద్యమాల పోస్టులను పర్యవేక్షించేందుకు పోలీస్ సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఐటి టెక్నికల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉంటే..జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై ఎలాంటి సంఘటనైనను ఎదుర్కొనే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 ను, స్దానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇప్పటికే పలుమార్లు పోలీస్ స్టేషన్ల వారిగా హిందు, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులతో కలిసి శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి హింసకు తావులేకుండా పోలీసు అధికారులు తీసుకునే చర్యలకు పూర్తి సహాయ సహకారం అందిస్తారని అకాంక్షించారు. ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రోడ్ల మీద ట్రాఫిక్ జామ్ లు ఏర్పడకుండా, ఇతర సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# పండుగలను ప్రశాంత జరుపుకోవాలి




మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయందంచట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ బక్రీద్ పండుగ సందర్భంగా కులమతాలకు అతీతంగా సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శుక్రవారం రోజు ఒక ప్రకటనలో వెల్లడించారు. త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మున్సిపల్, వెటర్నరీ, విధ్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులకు సహకరించాలని తెలిపారు. ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్థన కార్యక్రమాల సమయాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఇప్పటికే ప్రధాన కూడళ్ళలో పోలీస్ పికెట్లు, పోలీసుల పర్యవేక్షణ, నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిధిలో పశువుల అక్రమ రవాణా నివారించడానికి, చట్ట విరుద్ధ చర్యల కట్టడికి ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పాడి ఆవులను, లేగ దూడలను క్రయవిక్రయాలు జరపరాదని పేర్కొన్నారు. ప్రధానంగా నిబంధనలకు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకోరావద్దని, చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మత సామరస్యానికి భంగం కలిగించే దురుద్దేశంతో విచక్షణ మరచి జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలేవరూ నమ్మవద్దని అన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, తదితర సామజిక మాద్యమాల పోస్టులను పర్యవేక్షించేందుకు పోలీస్ సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఐటి టెక్నికల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉంటే..జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై ఎలాంటి సంఘటనైనను ఎదుర్కొనే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 నకు, స్దానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇప్పటికే పలుమార్లు పోలీస్ స్టేషన్ల వారిగా హిందు, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులతో కలిసి శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు

**-గతప్రభుత్వం చేసిందేమి లేదు...కేవలం హామీలకే పరిమితం.?**

**-తాము అధికారంలోకి వచ్చాకే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించాం.**

**-ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే రోహిత్ రావు.**



మనప్రజాప్రతినిధి, మెదక్ జూన్ 06: రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాతే నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనవని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం హవేలి ఘనపూర్ తో 450 తో పాటు రామాయంపేట మండలంలోని 366 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ... గత పాలకులు పదేళ్ల కాలంలో కనీసం ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని, ఈరోజు మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏ గ్రామం పోయి చూసిన గతంలో ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు దర్శనమిస్తాయని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఒకలాగా చేసే పద్ధతి తమ ప్రభుత్వానికి కాదని, మీ ఇంట్లో ఒక కుటుంబ సభ్యుని లాగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. చెప్పిన విధంగానే అభివృద్ధి సంక్షేమ సేవా కార్యక్రమాలు చేపట్టి మెదక్ నియోజకవర్గాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు .గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు లేని పరిస్థితి ఉండేదని ప్రస్తుతం అన్ని పాఠశాలల్లో కూడా నేడు బాత్రూంలు నిర్మించి ఉపయోగాలకు తీసుకురావడం జరిగిందన్నారు ఏడుపాయల వానదుర్గ ఆలయానికి గత ప్రభుత్వం 100 కోట్లు, 200 కోట్లు ఇస్తామని మాటలతో సరిపెట్టుకున్నదని కానీ తాము గెలిచిన14 నెలల కాలంలోనే ఏడుపాయలను బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి దర్శన భాగ్యం కల్పించామన్నారు. విద్యా, వైద్యం ప్రదాన అజెండాగా చేసుకునే పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలనే ఉద్దేశ్యంతో రామాయంపేట మండల కేంద్రంలో 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించుకో బోతున్నామ్మన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, రామాయంపేట మున్సిపల్ కమిషనర్ దేవేందర్, ఎంపీడీవో సజలుద్దీన్, డీఈ యాదగిరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ




మనప్రజాప్రతినిధి//మెదక్ కలెక్టరేట్ జూన్ 06: నేడు బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ సమాజంలో త్యాగ నిరతిని పెంపొందించడమే బక్రీద్ పండుగ ఉద్దేశమని అన్నారు. దైవ భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుని పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు ఈ పండుగను శాంతియుతంగా స్నేహపూర్వక వాతావరణం లో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

## తొలి రోజు బడి బాట కార్యక్రమం తూ తూ..?



మనప్రజాప్రతినిధి మెదక్ /నార్సింగి, జూన్ 6: –ఉపాద్యాయులు విద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి బీజేపీ నాయకుల డిమాండ్. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గ్రామ సభలతో ప్రారంభించామని మండల విద్యాధికారి గంగా బాయ్ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేస్తామని అన్నారు. బడి ఈడు పిల్లలు అందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని, మంచి భవిష్యత్తు కొరకు అందరూ సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత యూనిఫామ్, పాఠ్య, నోట్ పుస్తకాలు, పౌష్టిక మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని గ్రామ ప్రజలకు వివరించారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలో నార్సింగి గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమం ఉదయం 9:30 ని ప్రారంభిస్తామని మండల విద్యాధికారి ప్రకటన చేసి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయులు 8:30 కే కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు రాకుండానే ప్రారంభించి, 9 గం లకే పూర్తి చేశారని బీజేపీ మండల శాఖ నాయకులు మీడియా తో మాట్లాడుతూ ఆరోపించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం పై తొలి రోజే నిర్లక్ష్యం చేయడం ఏంటని, విద్యార్థుల చదువుల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇలా తూ తూ మంత్రంగా నిర్వహించడం లో వారి చిత్తశుద్ధిని నాయకులు, తల్లి దండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై పై అధికారులు స్పందించి బడిబాట కార్యక్రమాన్ని నిర్లక్ష్యంగా నిర్వహించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని బిజెపి మండల, పట్టణ శాఖ నాయకులు, తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్, పట్టణ అధ్యక్షుడు నరింహులు, జిల్లా కిసాన్ సంఘ్ ఉపాధ్యక్షుడు లింగా రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు సత్య పాల్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య బోధన

మనప్రజాప్రతినిధి //మెదక్ చేగుంట, జూన్ 6: –ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని, పేదలకు ఉచితంగా దుస్తులు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం తదితర వసతులను ప్రభుత్వం కల్పిస్తోందని ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్ అన్నారు. ఆచార్య జయశంకర్ బడిబాట ర్యాలిని నేడు అయన



ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ప్రైవేటు,పాఠశాలలకు,దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యాబోధన, అటల్ టింకరింగ్, ల్యాబ్ వంటి అత్యాధునికమైన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. గ్రామాల్లో ఉన్న పేద ప్రజల పిల్లలకి, నాణ్యమైన, విద్యా బోధన,చేయడంతో పాటు అన్ని విధాలుగా అందుకుంటూ వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యాయుల బృందం, ఆశవర్కర్, అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య

మన ప్రజా ప్రతినిధి మెదక్/ చేగుంట జూన్ 06: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. బడిబాటలో భాగంగా చేగుంట మండల కేంద్రంలోని సుభాష్ నగర్ లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య , ప్రభుత్వ పాఠశాలల లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు విద్యను అందిస్తున్నారని, ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఇప్పుడు అన్ని రంగాలలోఉన్నారు అని, పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు పై తరగతులలో చేరాలని వారు అన్నారు, మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్



మాట్లాడుతూ నేను ఒకటవ తరగతి నుంచి పి హెచ్ డి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివానని, ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ, ఎంపీడీఓ చెన్నారెడ్డి, ఏపీఎం లక్ష్మీ నరసమ్మ, ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, శ్రీనివాస్, యాదగిరి, కవిత,వెంకటేష్, రేఖ, రాధా, శారదా, రఘపతి, సుధాకర్ రెడ్డి, సురేందర్,రాజేశ్వర్, మనోహర్, రమాదేవి, భవాని,సరస్వతి,శ్రీవాణి, సిద్దిరాములు, ఉమా,అంగన్ వాడి ఉపాధ్యాయులు స్వర్ణ లత,రేణుక, రాణీ, సుగుణ, పద్మ, వాణి, సి ఆర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి

మనప్రజాప్రతినిధి//మెదక్ వెల్దుర్తి జూన్ 6, సిరి న్యూస్:బడిబాటలో భాగంగా ఈరోజు వెల్దుర్తి గ్రామపంచాయతీ నందు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య గ్రామపంచాయతీ సెక్రటరీ బలరాం రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.. ఈ బడిబాట యొక్క ముఖ్య ఉద్దేశం



గ్రామంలో గల ప్రతి ఇంటిని సర్వే చేస్తూ బడి వయసుగల విద్యార్థులను గుర్తించి బడి లో చేర్చుకోవడం ప్రైవేట్ పాఠశాల కు వెళ్లుచున్న విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలో చేర్పించడం,ఈ రోజు జరిగిన గ్రామ సభ యందు వెల్దుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో గల వసతుల గురించి ఉన్న విద్యార్థుల గురించి తెలియజేసి అలాగే పాఠశాలలో చేర్పించాలని తెలియజేయడం జరిగింది. మరియు 10వ తరగతిలో మండల టాపర్ గా నిలిచిన భావన ను గ్రామస్తులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాస్ రావు,నర్సింహారెడ్డి, అర్చన, నవనీత, అమూల్య,పద్మజ, చార్లెస్,వెంకట్ రెడ్డి, రేణుక దేవి, రాధికప్రియదర్శిని, వాణిశ్రీ, రాము మరియు ప్రాథమిక పాఠశాల యెల్దుర్తి ప్రధానోపాధ్యాయురాలు యం. సృజన మరియు ఉపాధ్యాయురాలు రినారాయ్, దివ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ పై సస్పెన్షన్ వేటు..

మనప్రజాప్రతినిధి//మెదక్ జున్ 06: –జిల్లా ఇంచార్జీ ఎస్పీ యం. రాజేష్ చంద్ర.చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే శాఖ పరమైన చర్యలు తప్పవు– జిల్లా ఇంచార్జీ ఎస్పీ యం. రాజేష్ చంద్ర వెల్లడించారు. మెదక్ మండలం తిమ్మక్కపల్లి సమీపంలో బుధవారం నాడు రెండు టిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు మెదక్ రూరల్ ఎస్సై మురళి తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు. ఎదురుగా వస్తున్న రెండు టిప్పర్లను ఆపి వాటిలో ఇసుక రవాణాకు సంబంధించిన వే–బిల్లులను చూపించమని డ్రైవర్లను అడుగగా ఎలాంటి పత్రాలు చూపించలేదు. కాగా కుల్చారం పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ రాజు కుమార్ అక్కడికి వచ్చి ఎస్సై మురళి విధులకు అడ్డంకులు సృష్టించారు. అక్రమ



ఇసుక రవాణాదారులకు మద్దతుగా వ్యవహరించడం, వాహనాలకు ఎస్కార్ట్ లా సహకరించడంపై ఆరోపణలు ఉన్న నేపథ్యంలో జిల్లా ఇంచార్జీ ఎస్పీ సంబంధిత కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జీ ఎస్పీ మాట్లాడుతూ.. విధుల్లో నిబద్ధతతోపాటు నైతిక విలువలు పాటించాలి. అనైతిక చర్యలు, నిర్లక్ష్యము, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు సహకరించే వారిని ఉపేక్షించము. అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

నేరేడుచర్ల (మనప్రజాప్రతినిధి దినపత్రిక ) :నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన వహించగా ముఖ్య అతిధిగా తాసిల్దార్ ఎస్ సైదులు, హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ప్రభుత్వం ద్వారా అన్ని సౌకర్యాలు లభిస్తున్నాయని, ఉల్లాసవంతమైన క్రీడా ప్రాంగణాలు ఆటలు కలవని ఆయన అన్నారు. తదనంతరం




డప్పు కళాకారుల బృందంతో పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొనతం చిన వెంకటరెడ్డి, ధనుంజయ నాయుడు, కొదమగుండ్ల నగేష్, వాసా కరుణాకర్ చిలకరాజు శ్రీను మరియు సమభావన సంఘ ప్రతినిధులు, అంగన్వాడి టీచర్లు,మెప్మా ఆర్పిలు, తల్లిదండ్రులు,యువకులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు డప్పు కళాకారుడు సతీష్ బృందం పాల్గొనడం జరిగింది.

# ఇన్స్యూరెన్స్ చెక్ అందించిన ఎస్పీ




మనప్రజాప్రతినిధి//సూర్యాపేట జిల్లా :సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం పోలీస్ సాలరీ ప్యాకేజీ ఎస్బిఐ బ్యాంక్ అంకౌంట్ ఇన్స్యూరెన్స్ ద్వారా 10 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ చెక్. తిరుమలగిరి పోలీస్ స్టేషన్ నందు పని చేస్తూ అకాలంగ మరణించిన హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుటుంభానికి 10 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ చెక్ ను శుక్రవారం రోజు జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ తన కార్యాలయం నందు అందించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పోలీసులకు ప్రత్యేక సాలరీ ప్యాకేజీ ఇవ్వడం జరిగినది. పోలీసు సిబ్బంది సాధారణ మరణం సంభవిస్తే ఈ పోలీస్ సాలరీ ప్యాకేజ్ అకౌంట్ ద్వారా 10 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ అందిస్తుంది. ఈ స్కీం ద్వారా శు క్రవారం రోజు రమేష్ కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల చెక్కు అందజేయడం జరిగినది అని, ఈ స్కీం పోలీసు కుటుంబాలకు ఎంతగానో ఆర్థిక బాసట నిలుస్తుంది అని ఎస్పి అన్నారు. ప్రమాదం వల్ల మరణిస్తే సిబ్బంది కుటుంభానికి 1 కోటి రూపాయల ఇన్యురెన్స్ ఈ ప్యాకేజీ నందు కలదు. సిబ్బంది అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ స్కీం ను రూపొందించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రవిందర్ రెడ్డి, ఎఓ మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్, మహిళా ఎస్సై మౌనిక, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూర్యాపేట రీజినల్ మేనేజర్ అనిల్ కుమార్, చీఫ్ మేనేజర్ విద్యాసాగర్, చీఫ్ మేనేజర్ మోహన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు

# బాలిక అదృశ్యం



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్:మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 17 ఏళ్ల మైనర్ బాలిక అదృశ్యం తీవ్ర కలకలం రేపింది. కటకొల్ల బిందు అనే బాలిక కనిపించడం లేదని ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, సాయిబాబా నగర్, దమ్మాయిగూడకు చెందిన 55 ఏళ్ల కటకొల్ల శివరామ కృష్ణ తన కుమార్తె కటకొల్ల బిందు (17) అదృశ్యంపై గురువారం సాయంత్రం జవహర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శివరామ కృష్ణ తన కుటుంబంతో కలిసి మే 29, 2025న మెట్టుగూడలోని ఒక బంధువుల వివాహానికి హాజరై, మే 30, 2025న ఉదయం 8:30 గంటలకు ఇంటికి తిరిగి వచ్చారు.తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నదాని ప్రకారం, ఉదయం 9:00 గంటల సమయంలో బిందు బాత్రూమ్‌కు వెళ్లింది కానీ తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా కనిపించకపోవడంతో, బంధువులు, తెలిసిన వారి ఇళ్ల వద్ద కూడా ఆరా తీశారు, కానీ బిందు ఆచూకీ లభించలేదు. గతంలో కూడా బిందు ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లిపోయి రెండు రోజుల తర్వాత తన పెద్ద కుమార్తె ఇంటిలో ఉందని తెలిసి తిరిగి వచ్చిందని, ఈసారి కూడా అలాగే వస్తుందని ఎదురు చూసినా ఇంతవరకు తిరిగి రాలేదని శివరామ కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు.ఫిర్యాదు స్వీకరించిన జవహర్‌నగర్ పోలీసులు

**-కిడ్నాప్ కేసు నమోదు, జవహర్‌నగర్‌లో కలకలం**

క్రైమ్ నంబర్ 659/2025 కింద భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 137(2) ప్రకారం కిడ్నాప్ కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. అదృశ్యమైన బిందు 4.9 అడుగుల ఎత్తు, గోధుమ రంగు చర్మం కలిగి ఉంటుందని పోలీసులు తెలిపారు. ఆమె బ్రౌన్ రంగు డ్రెస్, బ్లూ లెగ్గిన్ ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు. బాలిక ఆచూకీ తెలిసిన వారు వెంటనే జవహర్‌నగర్ పోలీసులకు 8919995407 నంబర్‌కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# బడిబాట కార్యక్రమం




మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా తేదీ, 06,జూన్ :బీవై నగర్ జెండా ప్రాంతంలో బడిబాట కార్యక్రమాన్ని మండల విద్యాధికారి దూస రఘుపతి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్య బోధన జరుగుతున్నదని, నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. ఈ పాఠశాలలో 2023- 2024 %డ% 2024- 2025 రెండు సంవత్సరాలు పదవ తరగతిలో 100% పరీక్ష ఫలితాలు సాధించారని తెలిపారు. ప్రైవేటు వద్దు గవర్నమెంట్ ముద్దు అని నినాదం ఇచ్చారు. పేద ప్రజలు చదువుకోవడానికి ఆర్థిక పరమైనభారం వద్దని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఉన్నత పౌరులుగా ఎదగాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం మరియు రుచికరమైనటువంటి మధ్యాహ్న భోజనం , వారానికి మూడుసార్లు కోడి గుడ్డుతో భోజనం అందిస్తున్నారని తెలిపారు. జిల్లా సెక్టోరల్ (కోఆర్డినేటర్స్) ఆఫీసర్ .శైలజ మరియు పాసుగంటి సతీష్ గార్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విశాలమైనటువంటి తరగతి గదులు. ప్యానెల్ బోర్డులు మరియు కంప్యూటర్ విద్యను అందచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మరిపెద్ది ఉమా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చక్కటి, స్వేచ్ఛాయుత వాతావరణములో చదివి, విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తున్నారని, ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు. గెంట్యాల శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యను అందిస్తున్నారని తెలిపారు. 10వ తరగతిలో 100 శాతం పరీక్ష ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ మోతిలాల్ , మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు,మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహాసభలను జయప్రదం చేయండి



నేరేడుచర్ల( మనప్రజాప్రతినిధి దినపత్రిక ) : – సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి ఈనెల 8వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఈనాడు కార్యాలయం ఎదురుగా ఉన్న రితిక ఇన్ బ్యాంకిట్ హాల్ నందు జరగనున్న సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఆ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు ఆయన నేరేడుచర్ల మండలంలోని బోడలదిన్నె గ్రామంలో జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ.... శ్రమజీవులు హక్కుల కోసం పుట్టిందే ఎర్రజెండా అని, పేద మధ్యతరగతి వర్గాల ప్రజల కొరకు నిరంతరం శ్రమించేది ఎర్రజెండా అనేది శ్రమకు తగ్గ ఫలితం రావాలన్నా,శ్రమ దోపిడీ జరగకుండా ఉండాలన్నా ఎర్రజెండా అండ తప్పనిసరి అని ఆయన అన్నారు.. రోజుకు ఎనిమిది గంటల పని విధానాన్ని తీసుకువచ్చి కార్మికులకు 44 చట్టాలను సాధించిన ఎర్రజెండా, కార్మిక కర్షక రైతాంగ యువజన విద్యార్థి మహిళా హక్కులకై నిరంతరం పోరాడుతుందని దేశంలో రాష్ట్రంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శ్రమజీవులు కూడగొట్టి ఉద్యమాల బాట పట్టిస్తున్నామని, రాష్ట్రంలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానానికి స్వస్తి పలకాలని అందరినీ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి వారి శ్రమకు తగ్గ జీతాలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, కత్తి కుమార్ రెడ్డి,టి శివ కోటిరెడ్డి,వెంకన్న పాల్గొన్నారు

# ఆర్మీ ఉద్యోగిపై దాడి



మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ :మర్పడగ గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి నేతి శ్రీకాంత్ 31 స0, తండ్రి కిష్టయ్య అదే గ్రామంలో భాను కిరణం షాపు వద్ద 27 వ తేదీ సాయంత్రం సమయంలో తంసప్ తాగుతుండగా అదే గ్రామానికి చెందిన పిండి శ్రీశైలం 27 స0, తండ్రి ఎల్లయ్య ఆర్మీ జవాన్ అడ్డుకొని తిడుతూ ఉద్యోగాన్ని కించపరుస్తూ గల్ల పట్టుకొని దాడి చేసి కొట్టాడు. ఇట్టి విషయంలో కేసు నమోదు చేయగా నిందితుడు అప్పటినుండి తప్పించుకొని తిరుగుతున్నాడు. నిందితుడు పై గతంలో కూడా భౌతిక దాడి చేసిన బెదిరించిన కేసులు సిద్దిపేట వన్ టౌన్, త్రీ టౌన్ లో కేసులు ఉన్నందున పోలీసు వారిని యొక్క విధులను ఆటంకం కలిగించిన వ్యక్తిని సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులు అతనిని పట్టుకొని అరెస్టు చేసి గౌరవ మెజిస్ట్రేట్ హాజరు పరచగా, గౌరవ మెజిస్ట్రేట్ సిద్దిపేట జిల్లా జైలుకు రిమాండ్ కు పంపించినట్లు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ తెలిపారు. అనంతరం గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఇష్టం ఉన్నట్లు ప్రవర్తిస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఎస్సై మల్లేశం గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు ప్రధాని మోడీ




మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ :- సుపరిపాలన సంకల్పం సాకారం. ఆరుట్ల దశమంత రెడ్డి కొమురవెల్లి మండలం లోని అయినాపూర్ గ్రామంలో స్థానిక విశ్వబ్రాహ్మణ ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి బూర్గోజు స్వరూప అధ్యక్షతన "భారత ప్రధాని నరేంద్ర మోడీ పదకొండు సంవత్సరాల సుపరిపాలన సంకల్పం సాకారం" మండల కార్యశాల కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో భారత్ వడివడిగా అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని గత పదకొండు సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో సుమారు పదిహేడు కోట్ల పేదలను దారిద్యరేఖకు ఎగువనకు తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ దే అని గ్రామీణ భారతం లోని రైతులు మహిళలు యువకులు కేంద్ర ప్రభుత్వ పథకాలతో సంక్షేమం పొందుతున్నారని ఏనబైనాలుగు కోట్ల పేదలకు కరోనా కష్ట కాలం నుండి ఉచితంగా రేషన్ అందిస్తున్నారని, దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల పేదలకు ఇండ్లు అందించి రాబోయే రోజుల్లో మూడు కోట్లు ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు వాణిజ్య రంగంలో దేశీయ సంస్థల కు కేంద్ర ప్రభుత్వం భరోసా ఇస్తూ యువతకు పెద్ద ఎత్తున అవకాశం ఇస్తుందని తెలిపారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కొమురవెల్లి లో జయకేతనం ఎగురవేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జనగామ అసెంబ్లీ కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి అయినాపూర్ గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు శ్రీరాముల ప్రకాష్ స్వాములపల్లి బిక్షపతి దండు బాలచందర్ సీనియర్ నాయకులు వగలబోయిన నారాయణ,వంగ శివారెడ్డి,వల్లపురెడ్డి వెంకటరెడ్డి దండ్యాల బిక్షపతి రెడ్డి,బూర్గోజు నాగరాజు, స్థానిక మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు



# రెవెన్యూ సదస్సును పర్యవేక్షించిన కలెక్టర్



మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట జూన్ 06 : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చేగుంట మండల్ అనంతసాగర్ గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రైతుల దరఖాస్తులను పరిశీలించినారు. ఎక్కువ దరఖాస్తులు ప్రభుత్వ భూముల కొనుగోలు సంబంధించి ఉండడంతో అర్జిధారులతో ముచ్చటించారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూముల కొనుగోలు – అమ్మకాలు జరుగరాదని, ఇట్టి దరఖాస్తుల వివరాలు ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. ప్రభుత్వ తదుపరి ఉత్తర్వుల మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలిపారు. రైతులు తమ భూసమస్యల పరిష్కారం కోసం అర్జీలను సమర్పించినట్లయితే, ఇట్టి అర్జీలను పరిశీలించి, నిబంధనల మేరకు భూ సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం ,2 లీడర్ డిప్యూటీ తాసిల్దార్ స్వప్న , రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు జయభారత్ రెడ్డి , సర్వేయర్, రవీందర్, పంచాయతీ కార్యదర్శి ,తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య



మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట:–మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బడిబాటలో భాగంగా చేగుంట మండల కేంద్రంలోని సుభాష్ నగర్ లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య , ప్రభుత్వ పాఠశాలల లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు విద్యను అందిస్తున్నారని, ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఇప్పుడు అన్ని రంగాలలోఉన్నారు అని, పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు పై తరగతులలో చేరాలని వారు అన్నారు, మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్ మాట్లాడుతూ నేను ఒకటవ తరగతి నుంచి పి హెచ్ డి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివానని, ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ, ఎంపీడీఓ చెన్నారెడ్డి, ఏపీఎం లక్ష్మీ నరసమ్మ, ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, శ్రీనివాస్, యాదగిరి, కవిత,వెంకటేష్, రేఖ, రాధా, శారదా, రఘుపతి, సుధాకర్ రెడ్డి, సురేందర్,రాజేశ్వర్, మనోహర్, రమాదేవి, భవాని,సరస్వతి,శ్రీవాణి, సిద్దిరాములు, ఉమా,అంగన్ వాడి ఉపాధ్యాయులు స్వర్ణ లత,రేణుక, రాణీ, సుగుణ, పద్మ, వాణి, సి ఆర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పేదవాడి సొంతింటి కలను సాకారం



మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల, జనగామ :జనగామ జిల్లా నర్మేట మండలంలోని.గ్రామంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు %ఉ% నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశం మేరకు ఈరోజు ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గు పోసి పనులను ప్రారంభించిన రాష్ట్ర నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి,ఈకార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని అలాగే ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లులు, రేషన్ కార్డులు, అందజేస్తుందని ఈ నెలలో రైతులకు రైతు భరోసా నిధులు వారి అకౌంట్లో వేస్తామని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలోకి దూసుకెళుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వాళ్లు చేస్తున్న దుష్ప్రచారం ప్రజలు నమ్మవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి,మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మినారాయణ,గ్రామ పార్టీ అధ్యక్షులు,నర్మేట టౌన్,అధ్యక్షుడు,ప్రజ్ఞాపురం శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండ సిపిఐ జెండా





సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 06: పేద బడుగు బలహీన వర్గాల వారికి నిరంతరం అండగా ఉండే జెండా ఎర్రజెండా సిపిఐ పార్టీ మాత్రమేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు సిపిఐ రామానగరం గ్రామ శాఖ మహాసభ దండు జగన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిందని వంద సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ ఎన్నో త్యాగాలు ఎన్నో ఎందరో అమరవీరుల బలిదానాలు భూమికోసం భుక్తి కోసం పీడిత జన విముక్తి కోసం దున్నేవాడికే భూమి కావాలని కార్మికుల కోసం కష్టజీవుల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని దేశానికే ఆదర్శమైన తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి పది లక్షల ఎకరాల భూములు పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీ పార్టీది అని ఆయన వివరించారు. రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో దండు జగన్ ను శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యం ,లక్ష్మణ్, వెంకటమ్మ ,లక్ష్మి ,రాంబాబు, సత్యనారాయణ ,సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు

# ప్రియుడి ఇంటిముందు ప్రియురాలు ఆందోళన



సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి :ఖమ్మం జిల్లా, వేంసూర్ మండలం, చౌడవరం గ్రామంలో తనను పెళ్లి చేసుకుని కొంతకాలం కాపురం చేసి వదిలేసాడని ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు ఆందోళన చేపట్టింది. వేంసూర్ మండలం చౌడవరం గ్రామానికి చెందిన గోపికృష్ణ సత్తుపల్లి మండలానికి చెందిన బత్తుల లక్ష్మి అనే యువతితో 8 సంవత్సరాల క్రితం పరిచయం ఏర్పడింది. అప్పటి నుండి వారిద్దరూ సహజీవనం చేస్తున్నారు ,గత 3 నెలల క్రితం సత్తుపల్లి లోని ఒక గుడిలో వివాహం చేసుకున్నారు. అయితే తనను ఆర్థికంగా, శారీరకంగా వాడుకుని ఇప్పుడు వదిలేసాడు అని గోపికృష్ణ ఇంటి ముందు బత్తుల లక్ష్మి బైఠాయించి ఆందోళన చేపట్టింది. గోపికృష్ణ తనను భార్యగా అంగీకరించకపోతే పురుగుల మందు తాగి ఆత్మహత్య కి పాల్పడతానని లక్ష్మీ తెలుపుతుంది.



# జర్నలిస్టు పై పెట్టిన కేసులు ఎత్తివేయాలి



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: –సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ జనంసాక్షి పత్రికా ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా కేసు నమోదు చేయడం అప్రజాస్వామికమని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల జిల్లాలోని రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడితే ఒక పత్రిక ఎడిటర్ గా ప్రజా సమస్యలను పత్రికలో కవరేజీ చేస్తే సీనియర్ జర్నలిస్టు రెహమాన్ ను ఏ ‘టు’ గా చేర్చి అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికమని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులపై కేసులు పెట్టడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు. ఘటనకు ఎలాంటి సంబంధం లేని రహమాన్ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జర్నలిస్టులకు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య

-గ్రామాల్లో బడిబాట కార్యక్రమం
-విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు
-బడుల్లో మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన విద్య బోధన



మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్: బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ కొండపాక పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. శుక్రవారం కొండపాక మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల నుంచి గ్రామపంచాయతీ వరకు బడిబాట ర్యాలీ నిర్వహించి గ్రామసభ పెట్టడం జరిగిందని ఉపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిని చదువుకునే విధంగా పాఠశాలల్లో అన్ని విధాల సౌకర్యాలు ప్రభుత్వం సమకూర్తుందన్నారు. ప్రభుత్వ బడుల్లో పేద విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ప్రవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి కలిసి ప్రభుత్వ పాఠశాల ఉన్న సౌకర్యాలను వసతులను ప్రభుత్వం ఇచ్చే పథకాల గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు అశోక్, బాలకృష్ణ, తిరుపతి, రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకట్ నారాయణ,హుస్సేన్, ఉపాధ్యాయునులు శ్రీలత, శోభారాణి, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సి ఆర్ పి బాలకిషన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం




సదాశివపేట (ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక): శుక్రవారం రోజు మెలగిరిపేట గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి మండల తహసిల్దార్ సరస్వతి సమస్యలపై వినతులు సేకరించి పరిష్కార మార్గం చూపుతామన్నారు అలాగే గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు సి డి సి చైర్మన్ గడీల రామిరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న ఏ ఈ రేష్మ ఆత్మకూర్ తాజా మాజీ సర్పంచ్ గంగన్న వెంకటాపురం ఎంపీటీసీ శ్రీనివాస్ మిలిగిరి పేట గ్రామపంచాయతీ సెక్రటరీ రాములు మెలిగిర్పేట్ మాజీ సర్పంచ్ రాం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుకర్ రెడ్డి మండల మైనార్టీ అధ్యక్షుడు షాబుద్దీన్ మిలిగిరి పేట యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి సింగర్ అంజిరెడ్డి ఆనంద్ రెడ్డి తుల్జారాం శ్రీనివాస్ రెడ్డి శివారెడ్డి యాదయ్య యెసుబ్ ఊశయ్య శ్రీనివాస్ మిలిగిరి పేట గ్రామస్తులు పాల్గొన్నారు

# రేషన్ పంపిణీలో ఒకే సారి వేలి ముద్ర పెట్టేవిదంగా చర్యలు తీసుకోవాలి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం :సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ ఒంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పంపిణీ విషయంలో ఆరు సార్లు వేలి ముద్ర కు బదులు ఒకే సారి వేలి ముద్రతో బియ్యం పంపిణీ చేసే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని శభాష్ గూడెం గ్రామంలో శుక్రవారం గ్రామ సిపిఎం శాఖ సమావేశం దాసరి కనకయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా,ఒకేసారి మూడు నెలల రేషన్ ఇవ్వడం,ఆరు సార్లు వేలి ముద్రలు పెట్టడం వల్ల రేషన్ లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రజా పంపిణీ వ్యవస్థ ను పటిష్ఠ పరిచి సరైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని రేషన్ లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా రేషన్ పంపిణీ చేయాలని అధికారులను కోరారు. బియ్యం కోసం ఇల్లు, పనులను వదులుకొని రాత్రి తొమ్మిది గంటల వరకు రేషన్ షాపులు వద్ద పడిగాపులు పడవలసి వస్తుంది ఈ సమావేశంలో పార్టీ మండల కమిటి సభ్యులు నాగపురి కనకయ్య, శాఖ కార్యదర్శి ధండ్ల రమేశ్,మాజీ శాఖ కార్యదర్శులు గందాల బాలు, దాసరి కనకయ్య, పార్టీ సభ్యులు బండకింది సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధి కోసం అందరూ కలిసి పని చేయాలి




**-పద్మశాలి సంఘ భవనం త్వరలో పూర్తి చేసుకుందాం**

**-ధ్వంసం అవుతున్న కులవృత్తులను కాపాడుకుందాం.**

**-సొసైటీలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించుకొని పద్మశాలి సంఘ సొసైటీలను మరింత అభివృద్ధి చేద్దాం.**

**-పద్మశాలి సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు**

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా :సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలని మాజీ మంత్రి హరీష్ రావు కోరారు. పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ...అసెంబ్లీ ఎలక్షన్ అంత పోటాపోటీగా పద్మశాలి సమాజం కార్యవర్గ ఎన్నికలు జరిగాయని, పద్మశాలి సమాజాన్ని కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఎన్నికలు అయిపోయేంత వరకే పోటీ.. ఎన్నికలు అయిపోయిన తర్వాత పద్మశాలి సమాజమంతా ఒకటేనన్నారు. ఓడిన వాళ్ళు దూరం ఉండకూడదనీ.. గెలిచిన వాళ్ళు ఓడిన వాళ్ళని దూరం పెట్టకూడదన్నారు. అందరు కలిసికట్టుగా పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని, కులానికి ఒక సంఘం ఏర్పడిందంటే ఆ కులం అభివృద్ధి కోసం పనిచేస్తుందనీ, వారిలో ఎవరికైనా సమస్య వచ్చినప్పుడు అందరూ అండగా నిల్చుంటారన్నారు. పద్మశాలి సంఘ అభివృద్ధికి నా పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయనీ, పద్మశాలీలకు ఆత్మగౌరవం ఎక్కువ. పేదరికం ఉన్నా కూడా ఆత్మగౌరవంతో బయటపడకుండా ఉంటారనీ,వేరే పని చేసుకుందామంటే అవకాశాలు తక్కువ ఉన్నాయనీ,పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడం కష్టంగా మారిందన్నారు. ఈమధ్య పిల్లలు బాగా చదువుకొని పైకి వస్తున్నారనీ. కాబట్టి ఆ కుటుంబాలు కొంత ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడుతున్నాయనీ, మీరు మీ పిల్లల చదువు కోసం దృష్టి పెట్టి మంచిగా చదివించాలన్నారు. సిద్దిపేటలో పద్మశాలిలకు సామూహిక భవనం కట్టాలని కృషి చేస్తున్నామని.. కోటి రూపాయలు ఆర్థిక సాయం ఇప్పటికే అందించానన్నారు. అందరం కలిసి ఆ భవనాన్ని పూర్తి చేద్దామని.. నా వంతు సహాయం నేను చేస్తానన్నారు. భవనాన్ని తొందరగా పూర్తిచేసే ప్రయత్నం చేద్దానన్నారు.ఈ కొత్త కార్యవర్గం చేతుల మీదుగానే భవన ప్రారంభత్సవం చేసుకుందానన్నారు.. పద్మశాలి సంఘంలో అత్యంత పేదరికంలో ఉన్నవారికి సహాయ సహకారాలు అందిస్తామని, సొసైటీలో ఏర్పడిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నాడు. దేవాలయ అభివృద్ధికి, సమాజ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలని సంపూర్ణంగా అందిస్తానన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని అద్భుతంగా చేసిన పద్మశాలి సమాజానికి నా అభినందనలు తెలిపారు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన కార్యవర్గానికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.

# 4వ ఆర్థిక వ్యవస్థ గా భారతదేశం



మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 06 జూన్ :–బీజేపీ ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు ఆడిచర్ల రాజు ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రాబోయే కాలంలో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాల కార్యశాల లో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆడిచర్ల రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014,2019, 2024లో వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత 11 ఏళ్లలో ఎన్నో అద్భుతాలు చేపట్టి చారిత్రక విజయాలతో ముందు కొనసాగుతుందని అన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం పేరిట చేపట్టే వివిధ కార్యక్రమాల కోసం శుక్రవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో సమావేశం నిర్వహించాము అన్నారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని అన్నారు. ఆపరేషన్ సింధు లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి పెరిగింది అన్నారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం పేరిట చేపట్టాల్సిన ప్రోగ్రాంలను బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ముఖ్యంగా జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 152014,2019 వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, తల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను ఉన్నాయని, పార్టీ సూచన పత్రంలో ఉన్న అన్ని కార్యక్రమాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని సూచించారు.11 ఏళ్ల మోడీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధాని మోదీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్, కొలనూరు ముత్తవ్వ,మామిడి హరీష్ , గజ్జల శ్రీనివాస్ అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, మండల నాయకులు దాసరి యాదగిరి, చిమ్మనగొట్టు శ్రీనివాస్, పినికాశి అనిల్, సుధగోని శ్రీకాంత్, తొంటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ

**-కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ నీ ప్రస్థానం ఓ ఔట్సోర్సింగ్ ఉద్యోగి**



మనప్రజాప్రతినిధి//సిద్ధిపేటజిల్లా,: 1. కార్పొరేషన్ కోసం ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ బలిదానాలు చేసుకోవడానికి కైనా వెనుకాడము. 2. కార్పొరేషన్ ఏర్పడేంత వరకు ఆమరణ నిరాహార దీక్ష కైనా వెనుకడము. 3. మా జీవితాలు బాగుపడాలి అంటే కార్పొరేషన్ ద్వారా జీతాలు ఇచ్చి మా కుటుంబాల ఆనందానిక కారణం కాగలరు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకి ప్రభుత్వానికి సంబంధం లేదా అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు కాదా ప్రభుత్వంలో భాగం కాదా 4. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకి ప్రభుత్వానికి ఉన్న బంధం పేగు బంధం 5. నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఊసే ఎత్తకపోవడం సిగ్గుచేటు 6. ప్రభుత్వం పునరా ఆలోచన చేసి అవుట్సోర్సింగ్ ఉద్యోగుల్ని కూడా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే పరిగణించాలని ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జీతాలను ఒకటో తారీకు ఇచ్చే విధంగా పిఆర్సి అమలు చేసే విధంగా 50% ఫిట్మెంట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం 7. ప్రజా ప్రభుత్వంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం జరగదు అని రేవంత్ రెడ్డి సర్కార్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులని సాదుకుంటుంది అని బలంగా నమ్ముతున్నాం8. గ్రామస్థాయి నుంచి మొదలుకొని తెలంగాణ సచివాలయం తెలంగాణ అసెంబ్లీ రాష్ట్రపతి భవన్ వరకి పనిచేసేది ప్రభుత్వ ఉద్యోగులకి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి వెన్నుముక ఔట్సోర్సింగ్ ఉద్యోగులు 9. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలని తమ భుజాన వేసుకొని ప్రజల్లోకి చేరవేసే వారదులు ఈ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు10. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖలు ప్రభుత్వ రంగ సంస్థలు వివిధ రకాల కార్పొరేషన్ లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరి బ్రతుకులు రోడ్డు పాలు కాకుండా కాపాడుతుందని ప్రజా ప్రభుత్వం మీద విశ్వాసంతో ఉన్నాము 11. లేదంటే 2 ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఆరు లక్షల కుటుంబ సభ్యులతో నగరం నడిబొడ్డున ధర్నా నిర్వహిస్తామని తెలియజేస్తున్నాము 12. తెలంగాణలో మరో ఉద్యమం జరుగుతుంది అంటే అది అవుట్ సోర్సింగ్ ఉద్యమమేరాష్ట్ర జేఏసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి మరియు రాష్ట్ర జేఏసీ ఉపాధ్యక్షుడు పునమల యాదగిరి రాష్ట్ర జేఏసీ స్టేట్ కన్వీనర్ గొబ్బూరు దీపక్ తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం

సదాశివపేట జోన్ 6 (ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక) : శుక్రవారం రోజు మెలగిరిపేట గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి మండల తహసిల్దార్ సరస్వతి సమస్యలపై వినతులు సేకరించి పరిష్కార మార్గం చూపుతామన్నారు అలాగే గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు సి డి సి చైర్మన్ గడీల రామిరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న ఏ ఈ రేష్మ ఆత్మకూర్ తాజా మాజీ సర్పంచ్ గంగన్న వెంకటాపురం ఎంపీటీసీ శ్రీనివాస్ మిలిగిరి పేట గ్రామపంచాయతీ సెక్రటరీ రాములు మెలిగిర్పేట్ మాజీ సర్పంచ్ రాం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుకర్ రెడ్డి మండల మైనార్టీ అధ్యక్షుడు షాబుద్దీన్ మిలిగిరి పేట యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి సింగర్ అంజిరెడ్డి ఆనంద్ రెడ్డి తుల్జారాం శ్రీనివాస్ రెడ్డి శివారెడ్డి యాదయ్య యెసుబ్ ఊశయ్య శ్రీనివాస్ మిలిగిరి పేట గ్రామస్తులు పాల్గొన్నారు